కథ

నేనారోజు ఆఫీసు నుండి పార్క్‌కు వచ్చేసరికి కాస్తలేట యింది దీపక్, సిరాజ్, అజయ్ పున్నాగ చెట్టుక్రింద ఉన్న పచ్చిక మీద కూర్చొని మాట్లాడుకుంటున్నారు. అంత దూరంలోంచే నన్ను చూసి చిరునవ్వుతో ఆహ్వాన పలికాడు దీపక్.

ఏదైనా సంభాషణలో ఉంటే స ్యం మరిచిపోతారు సిరాజ్, అజయ్. మాట్లాడుతూనే ుట్టూ పరిసరాలను పరిశీలిస్తూంటాడు దీపక్. అతని శాలమైన అందాల కన్నులు ఎప్పుడూ దేని కోసమె అన్వేషిస్తున్నట్లుం టాయి. శాపవశాత్తూ భూమ్మీద ట్టిన దివ్యపురుషు డిలా ఉంటాడతను. కమ్మని కం ుతో అతను పాడుతూంటే అలాగే వింటూ ఉం పోవాలనిపి స్తుంది. ఒక్కటొక్కటిగా రాలిపడుతు ండే పున్నాగ పుష్పాలని ఏరి, దోసిట్లో కర్చీఫ్‌లో పె ్టుకుని వాటి అందాన్ని చూస్తూ, పరిమళాన్ని ఆఘ్రాణిస్తూ దీపక్ మాట్లాడే విధానం నన్నెంతో ఆకట్టుకుం టుంది.


యూనివర్శిటీలో పోస్ట్ గ్రాడ్యు ుేషన్ పూర్తి చేసిన దీపక్, సిరాజ్ గత నాలు ్ేళ్ళ నుండి ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నా ు. అక్కడా అక్కడా కోచింగ్ సెంటర్స్‌లో పా ్రైమ్ జాబ్స్ చేస్తూ కాస్తో కూస్తో సంపాదిం ుకుంటూనే వుంటారు కానీ మంచి జాబ్‌లో సె ుల్ కాలేకపో యామని అసంతృప్తి ఫీలౌతూంట ు.

అజయ్ ఆగర్భ శ్రీమంతుడు. ెల్ ఎడ్యుకే టెడ్. అతనికి తెలియని విషయవ ుటూ లేదు. వ్యాపార విషయాలలో తండ్రికి ుహకరిస్తూం టాడు. చిన్నతనంలోనే పెళ్ళైన ఽ ుతనికి ఇద్దరు పిల్లలు కూడా.

నేనో ప్రయివేటు కంపెనీలో కేషియర్‌ని. నాకు వీళ్లు ముగ్గురూ ఈ పార్క్‌లో పరిచయం. వాళ్ళ ముగ్గురూ ఒకరినొకరు ఎల పరిచయమ య్యారో నాకు తెలీదు కానీ, నే ుటే మాత్రం ముగ్గురూ అభిమానంగా ఉం ుారు. మంచి స్నేహశీలత ఉంది వాళ్ళల్లో. సిని ుాలు, రాజకీ యాలు, సామాజిక విషయాల కం డిస్కస్ చేస్తూంటారు సిరాజ్, అజయ్. నూ మాట్లా డుతూ, నాకు తెలీని అనేక విషయ ుు తెలుసు కుంటూంటాను వాళ్ళ చర్చల్లో. అ ుతే అప్పుడప్పుడూ అనవసర విషయాలు కూడా ు టు చేసుకుంటూం టాయి ఆ సంభాషణలో. నాకు ుర్ కొట్టేసందర్భాలూ ఉంటాయి. అప్పుడు టాపిక్ డైవ ్ చేసి ఏ విశ్వనాథవారి గురించో, నండూరి వారి గురిం ు ప్రస్తావిస్తాను. దీపక్ మెరిసే కళ్ళతో నన్ను చూస్తూ ఏ ుంకిపాటో పాడి విన్పి స్తాడు. మా మనసులు పరవశ ుయి అతని అద్భుత గానంతో.

క్లాక్ టవర్ నుండి ఎనిమిది ు ుటలు విన్పించగానే చేతి వాచీలు ుాసు కుంటూ లేస్తారు సిరాజ్, అజయ్. తరువాత కాసేపు ఏ పుస్తకం గురించో, పాట గురించో మాట్లాడుకుని మెల్లిగా పార్క్ నుండి నిష్క్రమిస్తాం దీపక్, నేనూ. నిష్క్రమించ బోయే ముందు "ఒక్క నిముషం సార్!" అని పార్క్ ఆ చివర నుండి, ఈ చివర దాకా కల

# ప్రేమించే హృదయం




యంతిరిగి పొదపొదలో, మూలమూలల్లో వెతుక్కుని వస్తూంటాడు దీపక్.

"ఏంటి దీపక్! ఏదో వెతుక్కుంటున్నట్లో కన్పిస్తావు ఎప్పుడూనూ?!" అని అడిగితే, ఒక్క క్షణం పరధ్యానంగా ఉండి "ఏం లేదండీ! ఏముంది... ఏం లేదు.." గబగబా ఆ మూడు ముక్కలూ అనేసి, తరువాత నా ముఖం కేసి చూడనుకూడా చూడకుండా గిరుక్కున తిరిగి వెళ్ళిపో తాడు, కనీసం వెళ్ళొస్తానని కూడా చెప్పకుండా! ఆ కాసేపూ చాలా చిత్రంగా ఉంటుందతని ప్రవర్తన. ఆ వెళ్ళిపోయే క్షణాలలో అతనిలో ఏదో నైరాశ్య భావన, అభ ద్రతాభావం, గూడుకట్టుకున్న దిగులు కన్పిస్తూ నన్నాలో చింపచేస్తూంటాయి.

'ఏమిటో... ఎందుకో... ఇలా?!' ఆ విషయం గురించే ఆలోచిస్తూ పార్క్‌లో ప్రవేశించాను.

"లేటయిందేమిటి సార్!" అడిగాడు అజయ్.

"వర్క్ కొంచెం హెవీగా ఉంటేను.." అన్నాను కూర్చుంటూ.

"ఆఁ.. ఏం ఉద్యోగాలు సార్! హాయిగా ఏదన్నా బిజి నెస్ చేసుకోండి." అన్నాడు.

"చెప్పడమంత ఈజీకాదుగా అజయ్ చేయడ మంటే. పెట్టుబడి కావాలి. ముందు ఆ రంగంలో అభి రుచి అంటూ ఉండాలిగా!" మృదువుగా అన్నాడు దీపక్.

"పెట్టుబడా! నన్నడిగితే నేను సహాయం చేయన న్నానా?"

"పెట్టుబడికైతే సహాయపడతావ్. మరం దులో ఆసక్తి ఉండాలి కదా?"

అన్నంరాజు వేణుగోపాల శ్రీనివాసమూర్తి

“ఆసక్తి కలిగించుకోవాలి  పక్! ప్రాక్టికల్‌గా థింక్ చేయడం నేర్చుకోకపోతే కష్టం ఈ  జుల్లో. జీవితాన్ని ప్రధానంగా డబ్బు శాసిస్తోందినాడు.  డబ్బుని ఎంత త్వరగా వీలైతే అంత తొందరగా, యర్లీ  లో మాగ్జిమమ్ సంపాదించుకోగలగాలి. నలభైయ్యేళ్ళొ  నరికి ఆర్థికంగా బాగా సెటిలైపోవాలి వ్యక్తి. లేకపోతే  ందు జీవితం చాలా ఇబ్బందుల పాలౌతుంది. కాదం  వా?”

“కరెక్టే” అన్నాడు సిరాజ్.

“జీవితానికి డబ్బు అవసర  కావచ్చు. కానీ డబ్బే జీవితం కాకూడదు అజయ్! బాల్యం, కౌమారం, యవ్వనం, ఏ దశలో అనుభవిం  వలసిన ఆనందం ఆ దశలో అనుభవించగలగాలి.  నీ ఈనాడేం జరుగుతోంది? హాయిగా, ఆనందంగా ఆ  తూ పాడుతూ చదువుకోవలసిన బాల్యంలో బండెడు  భారాన్ని ఆ చిన్నారుల మీద వేసి, భవిష్యత్‌లో వాళ్ళే  జనీర్లో, డాక్టర్లో అయి బోలెడు డబ్బు సంపాదించ  నే ధ్యేయమన్నట్లు చదువు పేరుతో రాచి రంపాన  డుతున్నారు. కోచింగ్ సెంటర్ల కార్ఖానాల్లో పడేసి బ్రతు  లోని సహజ మధురిమకు దూరంగా యాంత్రికంగా తయారుచేస్తున్నారు. వికసించే మనసుతో కొంగ్రొత్త అ  భూతులతో పల్లవించవలసిన కౌమారం చదువు సంగ్ర  మంలో చప్పగా, సారహీనంగా సాగిపోతోంది. విదేశా  ప పరుగులెత్తి డబ్బు సంపాదించే యంత్రాలుగా సెటి  రకరకాల అసంతృప్తులతో బ్రతుకునీడ్చే యువతరం...  ాళ్ళెలా పెరిగారో అదే గిరిలో లేదా అంతకంటే ఫాస్ట్ క  ర్‌లో పిల్లల్ని పెంచుతున్న నవతరం! ఇదీ నేటి లోక  ఈ పరుగుపందెంలో నిలబడలేని వాళ్ళకు, ఈ పోటీ  తట్టుకోలేని వాళ్ళకు మంచి బ్రతుకునివ్వలేని అవ  స్థ ఇది! అయినా ఇందులో ఏదో ఆశతో, ఏదో ఆ  టంతో జీవించడానికి ప్రయత్నించే నేను... నాలాంటి వ  ళ్ళ” అంటూ ముఖం చేతుల్లో కప్పుకున్నాడు దీపక్. ఆ  శంతో అతని ముఖం ఎర్రబారింది. పెదవులు వణుకు  న్నాయి.

“బాధపడకు దీపక్! నీకేంటి  పోస్ట్‌గ్రాడ్యుయేట్‌వి. అందంగా ఆలోచించే మంచి వ  నసున్నవాడివి. నువ్వు మాట్లాడినా, పాడినా వినడాని  ంత బావుంటుందో తెలుసా? నువ్వు, నీలాంటి వాళ  నిజంగా అభినందనీయులు!” భుజం మీద చే  వేసి తడుతూ ఓదార్పుగా అన్నాను.

సిరాజ్, అజయ్ నిశ్శబ్దంగా చూస్తున్నారతన్ని.

“సిరాజ్! గాలిబ్ గజల్స్ వి  స్తాం బావుగా... ఏదన్నా ఒకటి వి  ంచు భాయీ!” అన్నాను.

సిరాజ్‌కి బాగా పాడటం రాదు. ఉర్దూపంక్తులు చదివి తెలుగుల చెప్తున్నాడు. అందులో ఒకటి-

“ఒకనాడు కలలో ప్రత్యక్షమై
మళ్ళీ వస్తానని మాట ఇచ్చిం
జీవితమంతా నిరీక్షణలో
గడపాలని భావమేమో?!”

ముఖం మీద చేతులు తీశాడు దీపక్. కళ్ళు జ్వాలల్లా, అగ్నిగోళాల్లా ఉన్నాయి. భయం గొలిపే చూపులతో ఉన్మాదిలా లేచి

“అవును. అలాగే చెప్పింది. అక్షరాలా చెప్పిందంతే. నేను నిరీక్షిస్తూనే ఉన్నాను. నిరీక్షిస్తూనే ఉంటాను” అంటూ పార్క్ ఆ మూల నుంచి, ఈ మూల దాకా తిరిగి పొదపొదలో వెతుక్కుని మా దగ్గరికి రాకుండానే హడావుడిగా వెళ్ళిపోయాడు.

నిర్ఘాంతబోయి చూస్తున్న సిరాజ్, అజయ్‌లతో “పాపం, ఎవర్నో ప్రేమించినట్టున్నాడు” అన్నాను అతను వెళ్ళిన వైపే చూస్తూ.

“మనం స్నేహం చేస్తున్నది పిచ్చివాడితో కాదుకదా?” సందేహాన్ని వ్యక్తం చేశాడు అజయ్.

“అబ్బే... అంత మాటనకోయ్. కాకపోతే అతను కాస్త డెలికేట్. ఈ ప్రేమ వ్యవహారమేమిటో నేను కనుక్కుంటాగా.” అన్నాడు సిరాజ్.

పున్నాగ పుష్పాల సౌరభాన్నాస్వాదిస్తూ కాసేపు మౌనంగా ఉండిపోయాం ముగ్గురమూ.

“ఏంటి సార్ ఆలోచిస్తున్నారు? అతని గురించేనా?” అడిగాడు అజయ్.

“అవును. అతను చాలా తెలివైనవాడు. మంచి సామాజిక స్పృహ ఉంది. ఏ సమస్యనైనా గొప్పగా ఎనలైజ్ చేసి డిస్కస్ చేస్తాడు. అంతా బాగానేవుంది కానీ అతనిలో ఆ ఆవేదనని, డిప్రెషన్‌ని చూడలేకపోతున్నాను. అతనూ మనలాగే ఎప్పుడూ సంతోషంగా, సరదాగా ఉంటే, మనమతన్ని అలా ఉంచగలిగితే ఎంత బావుంటుంది!” అన్నాను.

“నిజమే... అచ్ఛా ఆద్మీహై. కానీ ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్టుంటాడు. ఇందాక నేనా కవిత కాకుండా ఇంకేదన్నా చదివితే బావుండేది. అనవసరంగా అతన్ని బాధపెట్టినట్లయింది!” నిట్టూరుస్తూ అన్నాడు సిరాజ్.

“అతనలా తీవ్రంగా స్పందిస్తాడని నీకేం తెలుసు? ఏదో చదివేసావ్. అతనేదో జ్ఞాపకం చేసుకున్నాడు. మరీ అంత సున్నితంగా ఉంటే కష్టమే ఈరోజుల్లో. రేపొస్తాడుగా అడుగుదాంలే... కథేమిటో. ఇక లేద్దామా మనం కూడా..”

టైమ్ చూసుకుంటూ లేచాడు అజయ్. సైకిల్ 
అతను వెళ్ళిపోయాక, దీపక్ గురించిన ఆలోచన  నెమ్మదుతూండగా, సిరాజ్ వెంట నడుస్తూ ఏవో కబుర్లు చెప్తూండగా మౌనంగా అడుగులు వేయసాగాను.

తరువాత నాలుగు రోజులు దీపక్ పార్క్‌వైపు రాలేదు. మేం ముగ్గురమూ వచ్చి వెళుతున్నాం. అతను పనిచేసే కోచింగ్ సెంటర్‌కి వెళ్ళి ఎంక్వైరీ చేసి వచ్చాడు సిరాజ్. అక్కడికీ రావడం లేదని చెప్పారట వాళ్ళు. తన పాఠాలేవో తను చెప్పుకొని వెళ్ళడమే కాని ఎవ్వరితోనూ స్నేహంగా ఉండడని చెప్పారట ప్రిన్సిపాల్! ఆమాత్రం వివరాలు సేకరించుకుని వచ్చాడు సిరాజ్. మాకెవ్వరికీ దీపక్ వాళ్ళిల్లు తెలీదు, వెళ్ళి చూసొద్దామంటే!

ఐదో రోజు మేం కూర్చుని మాట్లాడుకుంటూంటే వచ్చాడో అరవై ఏళ్ళాయన. “బాబూ... మీలో ఎవరికన్నా మా దీపక్ తెలుసా?” అంటూ.

“ఆ తెలును. మా స్నేహితుడే. నాల్రోజుల్నుండీ ఇక్కడికి రావడం లేదు. మీరతని ఫాదరనుకుంటాను. దీపక్ ఎలా వున్నాడు?” ఆరాటంగా అడిగాను పోలికలను బట్టి ఆయన్ని దీపక్ తండ్రిగా గుర్తిస్తూ.

“నాల్రోజుల్నుండీ ఇంటికి కూడా రావడం లేదు బాబూ! ఒక్కగానొక్క కొడుకు. అల్లారు ముద్దుగా పెంచుకున్నాం. చక్కగా చదువుకున్నాడు. అన్నింట్లోనూ ఫస్టే. కానీ ఏం లాభం? గవర్నమెంటు గుర్తించనే లేదు వాడి తెలివితేటల్ని. చిన్ననాటినుంచీ కలిసిమెలిసి తిరిగిన పిల్ల... ప్రేమించానంటూ, వీడే తన ప్రాణమంటూ తీయటి కబుర్లు చెప్పిన పిల్ల... కేవలం వీడికి గవర్నమెంట్ ఉద్యోగం లేదనే కారణంతో మరో అబ్బాయిని పెళ్ళి చేసుకుని వెళ్ళిపోయింది చెప్పాపెట్టకుండా. అప్పట్నించీ వీడికి అదో రకం ధోరణి మొదలైంది. కాసేపు బావుంటే కాసేపు బావుండడు. వాళ్ళిద్దరూ కలిసి తిరిగిన చోటు ఈ పార్క్. ఇక్కడేమన్నా ఉన్నాడేమోనని ఆశగా వచ్చాను. మాకిది మామూలేలే నాయనా. అప్పుడప్పుడూ అదృశ్యమై మళ్ళీ నాలుగైదు రోజుల తరువాత ఇంటికి వస్తూంటాడు. ఎక్కడికి వెళ్ళావంటే ‘తనెక్కడ వుందో వెతకడానికి వెళ్ళాను’ అంటాడు నిరాశనిండిన కళ్ళతో. ఈమధ్య ఆరోగ్యం కూడా పాడైపోయింది. తిండి బొత్తిగా తినడం లేదు. ఎక్కడ ఉన్నాడో, ఎట్లా ఉన్నాడో?” దీనంగా అంటూ ఉత్తరీయంతో ముఖం అద్దుకుని “వస్తా నాయనా! మీకు కనిపిస్తే చెప్పండి. నేను వాడికోసం వెతుక్కుంటున్నానని, వాళ్ళమ్మ బెంగపెట్టుకుని కూర్చుందని..” అని నీరసంగా కదిలారాయన.

బరువెక్కిన హృదయాలతో మేమూ ఇంటిదారి పట్టాం. ఎదురుచూపులు ఫలించలేదు.

ఎవరి సుఖదుఃఖాలతోనూ ప్రమేయం లేకుండా సాగిపోతున్న కాలంలో మాకూ, కన్నవాళ్ళకీ కూడా దీపక్ ఓ మధుర విషాద జ్ఞాపకంలా మిగిలిపోయాడు! ✪

